# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దినపత్రిక

TELUGU DAILY NEWS PAPER

సంపుటి:04 సంచిక: 44 మంగళవారం 24.03.2026 పేజీలు: 08

Published By: Hydarabad - Rangareddy - sangareddy - Medak Nalgonda - warangal - Mahabubnagar - Karimnagar


## బీసీని సీఎం చేస్తామని కేసీఆర్ చెప్పగలరా..?



తెలంగాణ కెరటం: బీసీని సీఎం చేస్తామని చెప్పే దమ్ము బీజేపీకి ఉందా..? అలాగే కేసీఆర్, కేటీఆర్ బీసీని సీఎం చేస్తామని చెప్పగలరా అని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ప్రశ్నించారు. హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీజేపీ బీసీ వ్యతిరేక పార్టీ అన్నారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును అడ్డుకుంటోందన్నారు. తెలంగాణకు బీసీ సీఎం కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీసీ సీఎం అవుతారన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా సీఎం అయ్యే అవకాశముందన్నారు. అలాగే బీజేపీ, బీఆర్ఎస్ లకు ఆ ఛాన్స్ లేదన్నారు.

## 26న కూరగాయల సంత వేలం పాట.. చిట్యాల సర్పంచ్ తౌటం లక్ష్మి,



చిట్యాల, తెలంగాణ కెరటం: మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే కూరగాయల సంత వేలంపాట, ఈనెల 26న నిర్వహిస్తున్నట్లు చిట్యాల గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి సోమవారం తెలిపారు. చిట్యాల గ్రామపంచాయతీ పరిధిలో 2026- 27 సంవత్సరమునకు ఈ నెల 26 గురువారం ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు చిట్యాల లో ప్రతి సోమవారం జరుగు కూరగాయల సంతలో కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తుల నుండి నుండి దుకాణం చీటీ వసూలు చేసుకొనుటకు బహిరంగ వేలం నిర్వహించబడును. పై ప్రకటనలో పొందుపరిచిన నిబంధనల మేరకు ఆసక్తి కలిగిన వారు పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ లక్ష్మి కోరారు.

## గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి కృషి..



ఊట్కూర్, తెలంగాణ కెరటం: గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేస్తానని మొగ్ధంపూర్ సర్పంచ్ తిరుమలేష్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల పరిధిలోని మొగ్ధంపూర్ లో ఎస్సీ కార్పొరేషన్ నిధులు రూ. 4 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. ఎంపీడీకే అరుణ సహకారంతో గ్రామంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశామని ఎంపీ నిధులు తీసుకువచ్చి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. పాలకవర్గం సభ్యులు అన్ని పార్టీల నాయకులు అభివృద్ధికి సహకరించాలని8వ వార్డులో ఎస్సీ కార్పొరేషన్ నిధుల కింద సిసి రోడ్డు పనులు చేపడుతున్నామని అన్నారు. వేసవికాలంలో విద్యుత్ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేందర్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, వార్డు సభ్యులు నర్సిములు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## వివాదాల.. రణస్థలం!

ఒక కుటుంబంపై బహిష్కరణ వేటు

- శ్రీకాకుళం జిల్లా కొండమూలం గ్రామంలో దారుణం
- భూ వివాదంతో వెలివేస్తున్నట్టు తెలిపిన గ్రామ పెద్దలు
- ఎలాంటి శుభకార్యాలకు ఆహ్వానించొద్దని దండోరా
- సీరియస్‌గా తీసుకున్న పోలీసులు
- కఠిన చర్యలుంటాయని హెచ్చరికలు

2

తెలంగాణ కెరటం:

## అగ్నిమాపక వాహనాన్ని ఢీకొట్టిన ఎయిర్ కెనడా విమానం



న్యూయార్క్ :తెలంగాణ కెరటం: అమెరికాలోని న్యూయార్క్ విమానాశ్రయంలో ఎయిర్ కెనడా విమానం అగ్నిమాపక వాహనాన్నిఢీ కొట్టింది. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 11.40 గంటలకు లాగార్డియా విమానాశ్రయంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో విమానం ముందుభాగం పూర్తిగా ధ్వంసం కాగా, వెనుక భాగం రన్‌వేపై పడినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో పైలెట్, కో పైలెట్ మరణించగా, అగ్నిమాపక వాహనం సిబ్బంది గాయపడినట్లు సమాచారం. కెనడాలోని మాంట్రియల్ నుండి వస్తున్న ఎయిర్ కెనడాకు చెందిన జాజ్ ఏవియేషన్ విమానం లాగార్డియా విమానాశ్రయంలోని 4వ రన్‌వేపై దిగింది. టాక్సీయింగ్ వైపు వెళ్తుండగా రన్‌వైపై ఉన్న అగ్నిమాపక వాహానాన్నిఢీ కొట్టిందని ఫోర్ట్ అథారిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే విమానాశ్రయ రన్‌వేను మూసివేసినట్లు తెలిపింది. విమానంలో 72మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నారని జాజ్ ఏవియేషన్ పేర్కొంది. ఈ ప్రమాదానికి సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంపై దర్యాప్తుకు ఆదేశించినట్లు తెలిపింది.

## ట్రంప్ కీలక ప్రకటన...



తెలంగాణ కెరటం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్ర కటన చేశారు. ఐదు రోజుల పాటు ఇరాన్ పై దాడులకు బ్రేక్ వేస్తున్నా మన్నారు. రెండు రోజు లుగా ఇరాన్ తో చర్చలు జరుగుతున్నా యన్నారు. ప్రపంచాన్ని ఉత్కంఠకు గురిచేసిన అమెరికా-- ఇరాన్ ఉద్రిక్తతల మధ్య కీలక పరిణామం చోటుచేసుకుంది. యుద్ధ భయం కమ్ముకున్న వేళ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆకస్మిక నిర్ణయం తీసుకోవడం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. ఉద్రిక్త పరిస్థితులను తగ్గించే దిశగా ముందడుగు వేస్తూ, ఇరాన్‌పై దాడులకు తాత్కాలిక విరామం ప్రకటించడం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించింది. ఇదే సమయంలో ఇరాన్‌తో చర్చలు కొనసాగుతున్నాయని వెల్లడించడం పరిస్థితి మరింత ఆసక్తికరంగా మారింది. ఇరాన్ తో మరో వారం రోజుల పాటు చర్చలు కొనసాగుతాయన్నారు.

## బకాయి.. లడాయి!

### అసెంబ్లీలో భట్టి, హరీష్ వాగ్వాదం



నేను ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నా.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఏకంగా ఐదు డీఏలు పెండింగ్ పెట్టారు. ఆ ఐదు డీఏలు ఎప్పట్లోగా చెల్లిస్తారో మంత్రి సూటిగా సమాధానం చెప్పాలి. పీఆర్సీ కమిటీకి మార్చి 31, 2026 వరకు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. ఆ గడువు ముగియడానికి ఇంకో వారం, ఎనిమిది రోజులు మాత్రమే ఉంది.

- ఏకంగా ఐదు డీఏలు పెండింగ్
- పదవీ విరమణ చేసిన వారికి బెన్‌ఫిట్స్ నిలుపుదల
- ఎప్పుడు చెల్లిస్తారో చెప్పాలన్న ప్రతిపక్ష నేత హరీష్‌రావు
- బీఆర్ఎస్ నిర్వాకంతో బకాయిలన్న భట్టి
- ఉద్యోగుల విరమణ వయస్సు పెంచింది మీరే
- దాని ప్రభావం తమ ప్రభుత్వంపై పడిందన్న డిప్యూటీ సీఎం
- ఇప్పుడు ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం
- ఇప్పటికే రెండు డీఏలు ఇచ్చాం
- త్వరలోనే అన్ని క్లియర్ చేస్తామన్న ఉప ముఖ్యమంత్రి భట్టి


2



ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాత వేతనాలు చెల్లించే వారు.. ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టి వెళ్లిన మూడు డీఏలను మా ప్రభుత్వం చెల్లించింది

తెలంగాణ కెరటం:

## కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ : తెలంగాణ కెరటం: సోమవారం లోక్‌సభలో కార్పొరేట్ చట్టాల (సవరణ) 2026 బిల్లును కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. సమగ్ర పరిశీలన కోసం ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి పంపాలన్న తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లు పరిమిత బాధ్యత భాగస్వామ్య చట్టం 2008, కంపెనీల చట్టం 2013లకు మరిన్ని సవరణలను కోరుతోంది. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక ప్రతిపాదనలను వివరించే ఫైనాన్స్ బిల్లు 2026ను కూడా పరిశీలన కోసం ఆర్థికమంత్రి ప్రవేశపెట్టనున్నారు.కాగా, నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టడానిన కాంగ్రెస్ ఎంపి మనీష్ తివారీ వ్యతిరేకించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 245-246ను ఉల్లంచి ఈ బిల్లులో ముఖ్యమైన శాసన విధులను మితిమీరి అప్పగించారు. కంపెనీల వర్గీకరణ, మినహాయింపులు, పాటించాల్సిన నిబంధనల నిర్ధారణ, కార్పొరేట్ సామాజిక బాధ్యతకు సంబంధించిన పరిమితి, ఆడిట్ బాధ్యతలు, జరిమానాల చట్రాలు వంటి కీలక విధానపరమైన అంశాలను తగిన శాసన మార్గదర్శకత్వం లేకుండా అనుబంధ శాసనలకు వదిలివేశారని మనీష్ తివారీ విమర్శించారు.

తెలంగాణ కెరటం
తెలుగు దిన పత్రిక
మంగళవారం 24.03.2026

# బకాయి.. లడాయి!

## అసెంబ్లీలో భట్టి, హరీష్ వాగ్వాదం

- ఏకంగా ఐదు డీఏలు పెండింగ్
- పదవీ విరమణచేసిన వారికి బెన్ ఫిట్స్ నిలుపుదల
- ఎప్పుడు చెల్లిస్తారో చెప్పాలన్న ప్రతిపక్ష నేత హరీష్‌రావు
- బీఆర్ఎస్ నిర్వాకంతో బకాయిలన్న భట్టి
- ఉద్యోగుల విరమణ వయస్సు పెంచింది మీరే
- దాని ప్రభావం తమ ప్రభుత్వంపై పడిందన్న డిప్యూటీ సీఎం
- ఇప్పుడు ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం
- ఇప్పటికే రెండు డీఏలు ఇచ్చాం
- త్వరలోనే అన్ని క్లియర్ చేస్తామన్న ఉప ముఖ్యమంత్రి భట్టి





తెలంగాణ కెరటం: ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ బకాయిలు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు బెన్ ఫిట్స్ నిలుపుదలపై అసెంబ్లీలో సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, విపక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు మధ్య వాడివేడిగా చర్చ సాగింది.. ప్రశ్నోత్తరాల సమయంలో హరీష్‌రావు ఉద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రస్తావించారు.. ఇప్పటికే ఐదు డీఏలు బకాయిలు పెట్టారని, పదవీ విరమణ చేసినా వారికి అందవలసిన బెన్ ఫిట్స్ అందడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనికి స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. బీఆర్ఎస్ పాలనలో తీసుకున్న నిర్ణయాల వల్లే ఈ బకాయిలంటూ కౌంటర్ ఇచ్చారు.. కేసీఆర్ పాలనలో ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచడంతో ఆ బెనిఫిట్స్ ఇప్పుడు చెల్లించాల్సిన భాధ్యత తమపై పడిదన్నారు.. అలాగే వెళ్తువెళ్తూ తమ ప్రభుత్వంపై మూడు డీఏలు గత ప్రభుత్వం పెట్టిపోయిందని కౌంటర్ ఇచ్చారు.

### ఎప్పుడు చెల్లిస్తారో చెప్పాలన్న హరీష్‌రావు

ముందుగా హరీష్‌రావు మాట్లాడుతూ.. "నేను ప్రభుత్వాన్ని సూటిగా అడుగుతున్నాను.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఏకంగా ఐదు డీఏలు పెండింగ్ లో పెట్టారు. ఆ ఐదు డీఏలు ఎప్పట్లోగా చెల్లిస్తారో మంత్రి సూటిగా సమాధానం చెప్పాలి. పీఆర్సీ కమిటీకి మార్చి 31, 2026 వరకు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. ఆ గడువు ముగియడానికి ఇంకో వారం, ఎనిమిది రోజులు మాత్రమే ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోగా కొత్త పీఆర్సీ ఇస్తామని ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు కావొస్తున్నా పీఆర్సీ లేదు. మళ్లీ ఎక్స్టెన్షన్ ఇస్తారా? కనీసం ఇప్పుడైనా రిపోర్ట్ తీసుకుని ఉద్యోగులకు కొత్త పీఆర్సీ ఎప్పటిలోగా ఇస్తారో స్పష్టంగా చెప్పాలి" అని నిలదీశారు.

"గతంలో కేసీఆర్ ఐఆర్ ఇచ్చి ఆదుకున్నారు. మీరైనా ఐఆర్ పెంచి ఉద్యోగులకు రిలీఫ్ ఇస్తారా? 30, 35 ఏళ్ల పాటు ప్రభుత్వం కోసం పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగుల వెతలు అంతా ఇంతా కాదు. జీవిత చరమాంకంలో వైద్యం అందక, పిల్లల పెళ్లిళ్లు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలు రాష్ట్రంలో ఎంతమంది రిటైర్ అయ్యారు? వాళ్లకు చెల్లించాల్సిన బెనిఫిట్స్ ఎంత? ఇప్పటివరకు ప్రభుత్వం ఎంత చెల్లించింది? మిగతా బకాయిలు ఎప్పట్లోగా పూర్తిగా చెల్లిస్తారో మంత్రి చెప్పాలి. రిటైర్ అయిన తర్వాత ప్రశాంతంగా జీవితం గడపాల్సిన రిటైర్డ్ ఉద్యోగులు.. తమ బకాయిల కోసం సెక్రటేరియట్ చుట్టూ, మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ రోజూ తిరుగుతున్నారు. ఇవాళ రోడ్ల మీద కూర్చుని ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రిటైర్డ్ ఉద్యోగులకు డబ్బులు ఇవ్వడానికి మీ దగ్గర నిధులు లేవా.. లేక మనసు లేదా? నాకైతే అర్థం కావడం లేదు. ఫ్యూచర్ సిటీకి లక్ష కోట్లు ఉన్నాయి అంటారు. మూసీకి లక్ష కోట్లు ఉన్నాయి అంటారు. అందాల పోటీలకు, ఫుట్ బాల్ షోలకు మీ దగ్గర డబ్బులు ఉన్నాయి. ముఖ్యమంత్రి వంద కోట్లతో క్యాంప్ ఆఫీస్ కట్టుకుంటారు. బట్టి మూడో క్యాంప్ ఆఫీస్ కట్టుకుంటారు. వాటన్నిటికీ డబ్బులు ఉంటాయి.. కానీ.. ఉద్యోగుల పీఆర్సీ, డీఏలు డబ్బులు లేవంటారు.. ఇదే నా ప్రజా పాలన" అంటూ హరీష్‌రావు నిలదీశారు.

### మీ నిర్వాకంతోనే ఇదంతా : భట్టి విక్రమార్క

దీనిపై డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి సమాధానం చెబుతూ.. "ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది . బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టి వెళ్లిన మూడు డీఏలను మా ప్రభుత్వం చెల్లించింది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు పెంచింది. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచింది . ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడింది. ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయి . మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల ₹700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి ₹700కోట్లను ₹1000కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుంది" అని సమాధానమిచ్చారు.

### మానవీయ కోణంలో వెళ్తున్నాం..

"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు యావత్ క్యాబినెట్ సభ్యులకు మానవీయ కోణం ఉండటంతోనే ఉద్యోగులకు నగదు రహిత వైద్య చికిత్స కార్డులను అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. మీ ప్రభుత్వ కాలంలో పది సంవత్సరాలపాటు హెల్త్ కార్డుల కోసం ఉద్యోగ సంఘాలు అడిగి అలసిపోయాయి . ప్రమాదవశాత్తు ప్రభుత్వ ఉద్యోగి చనిపోతే ఆ కుటుంబానికి ₹1.25 కోట్ల ప్రమాద బీమాని అమలు చేయబోతున్నాం . మా ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి దాదాపు ₹6,146 కోట్లు క్లియర్ చేశాం. పీఆర్సీ నివేదిక రాగానే పరిశీలించి కొత్త పిఆర్సి అమలుపై నిర్ణయం తీసుకుంటాం. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం నాలుగు డీఏలు పెండింగ్లో ఉన్నాయి వాటిపై విధానపరమైన నిర్ణయం తీసుకుంటాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులపై ఆంక్షలు ఉండేవి. మా ప్రభుత్వం ఉద్యోగ సంఘాల తో నిత్యం సంప్రదింపులు చేస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నాం. ఉద్యోగులు ప్రభుత్వంతో కలిసి మెలిసి పనిచేస్తున్నారు . ఉద్యోగ సంఘాల నేతలు ఏ సమయంలోనైనా ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని మంత్రులను కలిసేందుకు పూర్తి స్వేచ్ఛ కల్పించాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారు వ్యవస్థలు పనిచేయకుండా చేశారు ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా చేశారు'' అంటూ భట్టి వివరించారు.

# వివాదాల.. రణస్థలం!

**ఒక కుటుంబంపై బహిష్కరణ వేటు**

- శ్రీకాకుళం జిల్లాలో దారుణం
- కొండమూలం గ్రామంలో ఘటన
- భూ వివాదంతో వెలివేస్తున్నట్టు తెలిపిన గ్రామ పెద్దలు
- ఎలాంటి శుభకార్యాలకు ఆహ్వానించొద్దని దండోరా
- సీరియస్‌గా తీసుకున్న పోలీసులు
- కఠిన చర్యలుంటాయని హెచ్చరికలు



తెలంగాణ కెరటం: శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం కొండములగాం గ్రామంలో ఒక కుటుంబాన్ని సామాజికంగా బహిష్కరించడం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. నాగరిక సమాజంలో ఇంకా ఇలాంటి వెలివేతలు కొనసాగడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భూ వివాదం నేపథ్యంలో ఒక కుటుంబాన్ని గ్రామం నుంచి వెలివేస్తున్నట్లు గ్రామ పెద్దలు, గ్రామస్తులు కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేయడం కలకలం రేపింది. సదరు కుటుంబం తమ భూమికి సంబంధించిన రికార్డులను రెవెన్యూ శాఖలో తారుమారు చేసిందని, ఈ విషయంలో గ్రామ పెద్దలు పలుమార్లు హెచ్చరించినప్పటికీ వారు పెడచెవిన పెట్టడంతోనే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఈ మేరకు గ్రామంలో దండోరా వేయించి, ఆ కుటుంబ సభ్యులను ఎటువంటి పనులకు పిలవకూడదని, శుభకార్యాలకు ఆహ్వానించవద్దని ఆంక్షలు విధించారు.

### కఠిన చర్యలుంటాయని పోలీసుల హెచ్చరిక..

ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీస్, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించారు. సామాజిక బహిష్కరణ అనేది చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు త్వరలోనే అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని అధికారులు వెల్లడించారు. భూ వివాదాలు ఉంటే చట్టపరంగా పరిష్కరించుకోవాలి తప్ప, ఇలా అమానవీయంగా వెలివేతలకు పాల్పడటం రాజ్యాంగ విరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ వ్యవహారంపై విచారణ జరుపుతున్నారు.

# గ్యాస్ సిలిండర్లపై ఎక్కువ వసూలు చేస్తే జైలుకే... తాసిల్దార్ సైదులు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 23): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంతో పాటు మండలంలోని గ్యాస్ వినియోగదారుల వద్ద అదనపు వసూళ్లకు పాల్పడితే సహించేది లేదని తాసిల్దార్ సైదులు భారత్ గ్యాస్ ఏజెన్సీ వారిని హెచ్చరించారు. సిలిండర్ పై ఉన్న ధర కంటే ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్న ఏజెన్సీ నిర్వాహకులు, సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని అవసరమైతే జైలుకు పంపుతామని స్పష్టం చేశారు. వినియోగదారులు ఎవరు అదనపు డబ్బు చెల్లించవద్దని అధిక వసూళ్లపై ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

# ఎల్లంపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో గర్భిణీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు



తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 23 మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎల్లంపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. పి. హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ రవి ఆదేశాల మేరకు డాక్టర్ పవన్ కుమార్ గర్భిణీలకు వైద్య పరీక్షలు చేసి, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు గర్భధారణ సమయంలో సరైన పోషకాహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఆహార నియమాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, సూపర్వైజర్ లక్ష్మికుమారి, ఏఎన్ఎంలు మోహినమ్మ, హుస్సేన్ బీ, ల్యాబ్ టెక్నీషియన్ అనిత మరియు , గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం అధ్వర్యంలో వీరులకు ఘన నివాళులు

తెలంగాణ కెరటం, మార్చి 23,మందమర్రి టౌన్ మంచిర్యాల జిల్లా మందమర్రి మండల కేంద్రంలో భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం ఆధ్వర్యంలో సోమవారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి పురస్కరించుకొని వీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెవల్యూషన్ సంఘం అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్, వ్యవస్థాపకులు అనిల్ భగత్, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు కలిసి త్యాగధనులు రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్ ల చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు మాట్లాడుతూ మందమర్రి పట్టణానికి చెందిన భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం దశాబ్దనర కాలంగా అన్నదానం, మెగా రక్తదాన శిబిరాలు, అత్యవసర సమయంలో రక్తదానం, వైద్య శిబిరాలు, అనాధ మృతదేహాలకు అంతక్రియలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 50000కు పైగా నోట్ పుస్తకాలు, పదోవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మండుటెండలు బాటసారిల కోసం చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ, విదేశీ ప్రతినిధులతో ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సులు, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర, ఓటు హక్కు పై 5లక్షల కరపత్రాల పంపిణీ, సామాజిక స్పృహతో సామాజిక సమస్యల పై స్పందిస్తూ అందరి హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. అక్బర్ అనిల్ కలిసి భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం ఏర్పాటు చేసి నిర్వహించిన అనేక సేవా కార్యక్ర మాలకు గాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కలెక్టర్లు, మంత్రులు, ఎస్పీ ల చేతుల మీదుగా ఉత్తమ స్వచ్ఛంద సంస్థగా, ఉత్తమ స్వచ్ఛంద సేవకులుగా 25కు పైగా ఈ ప్రాంతానికి అవార్డులు రావడం జరిగింది అంటే ఎంతో గొప్ప విషయం అన్నారు. అనంతరం అనిల్ భగత్, అక్బర్ ఖాన్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అంటే పోరాట స్ఫూర్తి అని అన్నారు. దేశం కోసం బలి దానం చేసిన వీరుల త్యాగం మరువలేనిది అని అన్నారు. భారత్ ప్రజానికానికి త్యాగ మూర్తులు ఇచ్చిన సందేశం విప్లవం అంటే బాంబులు తుపాకులు మాత్రమే కాదని విప్లవం అంటే మార్పు అని, విప్లవం అంటే అణచివేతులు, అక్ర మాలను ప్రశ్నించడం అని అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, రాం ప్రసాద్ బిస్మిల్, అష్ఫా ఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్ర బోస్ వంటి వీరులు మరణించి వందేళ్లు కావస్తున్నా దేశ యువతలో నేటికి సజీవంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజు, శ్రీనివాస్, జీడి సారంగం, ఎండి జుబేర్, జిలకర సంపత్, మండల రాజు, గడ్డం కృష్ణకాంత్, డి.జీ చొప్పదండి స్వామి, దూడపాక శ్రీనాథ్, మర్రి మహేష్, బాబా, వెంకటేష్ పాల్గొని నివాళులు అర్పించారు..



# భగత్ సింగ్ కి భారతరత్న అవార్డు ప్రకటించాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాఉపాధ్యక్షులు వర్ధశీ సైదులు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 23): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో టీఎన్జీవో భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభను సోమవారం నిర్వహించారు. భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి జిల్లా ఉపాధ్యక్షులు వర్ధశీ సైదులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్న వయసులోనే ఉరుకంబాన్ని ముద్దాడిన యువకిశోరం అని వారు అన్నారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన విప్లవ యోధుడని వారు అన్నారు. పార్లమెంటులో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అచ్చంపేట మండల అధ్యక్షునిగా మల్లయ్య కార్యదర్శినిగా, అనిల్ కుమార్ ఉపాధ్యక్షులుగా, పార్వతమ్మ, చిన్నయ్య, కమిటీ సభ్యులుగా కొమ్ము, నిరంజన్, మల్లమ్మ ఆంజనేయులు, ఎన్నికయ్యారు.

# సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై పోరాడటమే భగత్ సింగ్ కు నిజమైన నివాళి మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్

తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 23లి సామ్రాజ్యవాదం మతోన్మాదం పై పోరాటమే భగత్ సింగ్ కూ నిజమైన నివాళి అని సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ అన్నారు. ఈరోజు పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి కార్యక్రమం బోడపట్ల రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో మధుసూదన పాల్గొని మాట్లాడుతూ భగత్ సింగ్ నాటి బ్రిటీష్ సామ్రాజ్యవాదం, వలస పాలనను ఎదిరించి దేశ ప్రజలందరినీ ఒక్కతాటిపై నిలిపి వీరోచితంగా పోరాడి బ్రిటీష్ సామ్రాజ్యవాదులను తరిమికొట్టి, దేశాన్ని విముక్తి చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవకారుడు భగత్ సింగ్.అని అన్నారు... ఇంక్విలాబ్ జిందాబాద్, సామ్రాజ్యవాదం మూర్ధాబాద్ అని తను ఇచ్చిన నినాదం కోట్లాది మందికి ఎంతో స్ఫూర్తినిచ్చిందని స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు నడిపింది. చావును సైతం దిక్కరించిన, అతని ధైర్య సాహసాలు త్యాగం, దేశభక్తి, దృఢ సంకల్పం నేటికీ కూడా భారత ప్రజల మనసుల్లో శిరస్మనీయంగా వెలుగొందుతూ, భగత్సింగ్ అనేక పోరాటాలకు నిత్యం స్ఫూర్తినిస్తూనే ఉన్నాడని అన్నారు... భగత్ సింగ్ తాము సాగించే పోరాటం కేవలం, బ్రిటీష్ సామ్రాజ్యవాదానికే కాక, మొత్తం సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం అని చెప్పాడు... నేడు ప్రపంచం మీద, అమెరికా సామ్రాజ్యవాదం అత్యంత దుర్మార్గంగా,ఏకపక్షంగా తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తుంది. ఆక్రమణలు, దురాక్రమణలకు పాల్పడుతున్నది. ప్రపంచ దేశాలపై యుద్ధాలు ప్రకటిస్తుంది. ప్రజలు, పసిపిల్లలను సహితం నిర్దాక్షిణ్యంగా హతమారుస్తుంది. ప్రపంచ శాంతికి విఘాతం కల్పిస్తుంది. బరితెగించిన అమెరికా సామ్రాజ్యవాదం, తన వ్యాపార సామ్రాజ్య విస్తరణ, ప్రపంచ ఆదిపత్యం కోసం యుద్ధాలు, విధ్వంసాలకు దిగుతున్న సందర్భంలో, నాడు సామ్రాజ్యాధిపత్యం పై పోరాడి వీర మరణం పొందిన, దేశం గర్వించదగ్గ గొప్ప దేశభక్తుడు సోషలిస్టు విప్లవకారుడు అయిన భగత్ సింగ్ ను దేశంలో స్మరించుకుంటున్నాం అని అన్నారు ... సామ్రాజ్యవాదాన్ని ప్రఘటించి పోరాడిన భగత్ సింగ్ చైతన్య స్ఫూర్తి ఈ దేశానికి అవసరం. స్వాతంత్రానికి ముందు బ్రిటిష్ వలసవాదం పై పోరాడిన చరిత్ర మనది. అలాంటి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటస్ఫూర్తిని దేశం మరింత కొనసాగించాల్సిన అవసరం ఇది. అందుకనే భగత్ సింగ్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట మార్గం కావాలి ఇప్పుడని అన్నారు...బరితెగిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదం, ప్రపంచ పోలీసు లాగా వ్యవహరిస్తూ, ఆధిపత్యాన్ని ఎదిరిస్తున్న, దేశాలపై యుద్ధాలు ప్రకటిస్తూ, విధ్వంసాలు సృష్టిస్తుంది. దేశాలను ఆక్రమించడమే కాదు, దేశాధ్యక్షులను సైతం ఎత్తుకెళ్లి



బంధించడం,లేదా చంపడమే చేస్తుంది. అంతర్జాతీయ న్యాయ చట్టాలను ఉల్లంఘిస్తుంది. ఆయా దేశాల అంతరంగిక వ్యవహారా ల్లో అక్రమంగా చొరబడి సంపదల కొల్లగొడుతుంది. మానవ హణనానికి పాల్పడుతుంది. సామ్రాజ్యవాదం అనేది ఎప్పుడు ప్రపంచ వినాశనాన్ని కోరుకుంటుందని అన్నారు... సామ్రాజవాదానికి వ్యాపార మార్కెట్లు కావాలి, తప్ప ప్రపంచ ప్రజల ప్రయోజనాలు దానికి పట్టవు సామ్రాజ్యవాదం అనేది దోపిడీ కుతంత్రాలతో నిండిన భారీ కుట్ర తప్ప, మరొకటి కాదని చెప్పాడు. ఒక మనిషిని, మరొక మనిషి, ఒక దేశాన్ని మరొక దేశం దోచుకునేదే సామ్రాజ్యవాదం. తమ కోర్టులు, చట్టాల ద్వారా అధర్మంగా, హత్యలకు పాల్పడడమే కాదు, సాధారణ ప్రజల పై అత్యాకాండలకు, వినాశనాలకు, యుద్ధాలు వంటి భయంకరమైన నేరాలకు పాల్పడుతుంది అన్నాడు...సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమే కాదు, ఈ దేశంలో సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పుడమే తమ అంతిమ లక్ష్యమని భగత్ సింగ్ ఆశాభావం వ్యక్తం చేశాడు. ఒక వ్యక్తిని మరొక వ్యక్తి, ఒక జాతిని, మరొక జాతి దోపిడి చేయని, వర్గ రహిత సమాజం తమ లక్ష్యం అని ప్రకటించారు. సామ్రాజ్యవాదం, దాని ప్రపంచ ఆదిపత్యం ఏ రూపంలో ఉన్నా, దానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చాడని అన్నారు... సామ్రాజ్యవాదం అనేది ప్రపంచానికి ఎన్నటికైనా అత్యంత ప్రమాదకారిగా మారనుందని భగత్ సింగ్ అప్పుడే ఊహించాడు. నేడు సరిగ్గా అదే జరుగుతుంది. అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ పోలీసు లాగా వ్యహరిస్తుంది. అమెరికా ఆంక్షలు ధిక్కరించి, అమెరికా ఆధిపత్యానికి లొంగకుండా స్వతంత్రంగా వ్యవహరిస్తున్న, దేశాలన్నింటిని లక్ష్యంగా చేసుకొని ఆక్రమించుకుంటానని శపథం చేస్తుందని అన్నారు...అమెరిక మన దేశంపై కూడా అనేక ఆంక్షలు విధిస్తూ, ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తుంది . దేశంపై సుంకాల పేర, వాణిజ్య యుద్ధం సాగిస్తుంది. దేశ ప్రయోజనాలకు తీవ్రంగా నష్టం చేస్తున్న , అమెరికా దుశ్చర్యలపై మోడీ మౌనం వహిస్తున్నాడు. అమెరికా సామ్రాజ్యవాదులతో మిలాఖాత్ అయ్యి, దేశ సార్వ బౌమత్వాన్ని అమెరికా కాళ్ళ దగ్గర తాకట్టు బిడుతూ లొంగూ బాటు ప్రదర్శిస్తూన్నారు. సుంకాలు విధిస్తూ దేశానికి తీవ్రనష్టం చేస్తున్నా, దేశం పట్ల అవమానకరంగా వ్యహరిస్తున్నా, ఎదురు చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు...దేశ పాలకులు. మన దేశ స్వతంత్ర విదేశాంగ విధానంలో అమెరికా జోక్యం మరింత పెరుగుతుంది. బయటి దేశాలతో వాణిజ్య సంబంధాలు ఎలా ఉండాలో, దౌత్య సంబంధాలు ఎలా కొనసాగించాల నిధి అమెరికా నిర్దేశిస్తుంది. దేశానికి అవసరమైన ఆయిల్ ఎవరి దగ్గర కొనాలో కూడా అమెరికా నిర్దేశించడం సిగ్గుచేటు. బ్రిటీష్ వలసవాదం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన వారసత్వం కలిగిన దేశం మనది.ఇప్పుడు అమెరికా ముందు మోకరిల్లడం దేశానికి అవమానకరం. ఈ సందర్భంలో మనకు భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి కావాలి ఇప్పుడు.... భగత్ సింగ్ ను ఉరి తీయుటకు ముందు ఇచ్చిన అంతిమ సందేశంలో, భారత దేశంలో పోరాటం స్వప్రయోజనాల కోసం సామాన్యుల శ్రమను కొద్దిమంది దోపిడీదారులు దోసుకున్నంతకాలం కొనసాగుతుందని అంటాడు. ప్రజలను దోచుకునే దోపిడీదారులు, స్వదేశీ వాళ్ళా,విదేశీ పెట్టుబడిదారులా అనేదానితో నిమిత్తం లేదంటాడు. సామ్యవాదాన్ని ఆయన శాస్త్రీయంగా నిర్వహిస్తూ, పెట్టుబడుదారితనాన్ని, వర్గాధిపత్యాన్ని నిర్మూలించేదే నిజమైన సామ్యవాదమనీ చెబుతాడు. మార్క్సిజాన్ని, వర్గ దృక్పథాన్ని ఆయన పూర్తిగా ఆమోదించాడని అన్నాడు...భగత్ సింగ్ సామ్రాజవాదానికి, మతం, మతతత్వ రాజకీయాలకు, దోపిడీకి మాత్రమే మతోన్మాదానికి కూడా వ్యతిరేకి. అతను ఎప్పుడూ తనను నాస్తికుడుగానే భావించాడు. నేను నాస్తికుడు ఎందుకు అయ్యాను అంటూ తాను రాసిన వ్యాసంలో ఈ దేశంలో కులం,మతతత్వం, మతోన్మాదం పట్ల ఆయన ఆలోచనలు స్పష్టం చేస్తాయి. మతం వ్యక్తిగతం, మతతత్వం మన శత్రువు అని ఆయన స్పష్టం చేశాడు. మత విద్వేషంతో రగిలిపోతున్న హంతకులు ఎదుటివాడు వ్యక్తిగతంగా, ఏదో నేరం చేసినందుకు వాడిని చంపడం లేదని, వాడు హిందూ లేదా ముస్లిం లేదా సిక్కు మతాల వారిగా మనుషులను విభజిస్తూ ,ఆ మత కోణంలోనే చంపుతున్నారని వ్యాఖ్యానించారు...నేటి పరిస్థితుల్లో దేశమంటే, మతమే అన్న విధంగా మనుషులను విడగొట్టి, వైషమ్యాలు సృష్టిస్తున్నారు. మతానికి అతీతంగా వ్యవహరించే కొత్తతరం యువత రాబోతున్నదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి వ్యక్తిని ముందుగా మానవుడుగా, ఆ తర్వాత భారతీయుడుగా ఆయన గుర్తించాడు. మతం, మూడవిశ్వాసాల నుండి ప్రజలను విముక్తి చేయాల్సిన అవసరాన్ని భగత్ సింగ్ గుర్తించాడు. మతోన్మాదం వలసవాదం కంటే కూడా ప్రమాదకరమైనదని భగత్ సింగ్ చెప్పాడని అన్నారు...కుల సమస్య, అంటరానితనం పాటించడాన్నీ తీవ్రంగా వ్యతిరేకించాడు. పెంపుడు కుక్కను ఒల్లో కూర్చోబెట్టుకుంటాం, కానీ సాటి మనిషినీ ముట్టుకుంటే మహిల పడిపోతాం ఎంత సిగ్గుచేటు. ఈ మాటలు షహిద్ భగత్ సింగ్ అంటరానితనం సమస్యపై రాసిన వ్యాసంలోనివి. మనదేశంలో ఉన్నన్ని దుర్భర పరిస్థితులు ప్రపంచంలో ఏ దేశంలోనూ ఉ ండవు. కులం పేరుతో వివక్షత పాటించడం, గుల్లలోకి నిరాకరించడం,దాడులు, దౌర్జన్యాలు చేయడం నేటికి కూడా పాలక ప్రభుత్వాలు అమలు చేస్తున్నవి. నేడు దేశానికి మతోన్మాదం, మతతత్వ రాజకీయాలు అత్యంత ప్రమాదకరంగా మారినవి. ఒకపక్క సామ్రాజ్యవాద దాడి, మరోవైపు మతోన్మాద దాడి జరుగుతుంది. అమెరికా సామ్రాజ్యవాదం దేశంలోని కార్పోరేట్ ,మతతత్వ వాదులతో జతకట్టి ఈ దేశం మీద జంటగా దాడి చేస్తున్నది. దేశం పేరుతో ద్వేషం , విద్వేషాలు నింపుతున్నారు. ప్రశ్నించడం నేరంగా చూస్తున్నారు. కార్పొరేట్, మతతత్వ రాజకీయాలకి వ్యతిరేకంగా మాట్లాడితే దేహద్రోహ ముద్రలు వేస్తున్నారు. ప్రజల్లో పోరాడే చైతన్యాన్ని అణచివేస్తున్నారు. మతవాద, మితవాద రాజకీయాలతో దేశంలో మతతత్వాన్ని నింపుతున్నారు. దేశ పౌరులుగా నేడు దేశాన్ని పట్టిపీడిస్తున్న మతతత్వ, మతోన్మాద, కార్పోరేట్ రాజకీయాలకు వ్యతిరేకంగా, ప్రపంచాధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న సామ్రాజవాదానికి వ్యతిరేకంగా కలసికట్టుగా ఐక్యంగా పోరాడటమే భగత్ సింగ్ కు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు... ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్, రాజేష్, సాయి, వెంకన్న, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం అధ్వర్యంలో వీరులకు ఘన నివాళులు

తెలంగాణ కెరటం, మార్చి 23,మందమర్రి టౌన్ మంచిర్యాల జిల్లా మందమర్రి మండల కేంద్రంలో భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం ఆధ్వర్యంలో సోమవారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి పురస్కరించుకొని వీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెవల్యూషన్ సంఘం అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్, వ్యవస్థాపకులు అనిల్ భగత్, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు కలిసి త్యాగ ధనులు రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్ ల చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు మాట్లాడుతూ మందమర్రి పట్టణానికి చెందిన భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం దశాబ్దనర కాలంగా అన్నదానం, మెగా రక్తదాన శిబిరాలు, అత్యవసర సమయంలో రక్తదానం, వైద్య శిబిరాలు, అనాధ మృతదేహాలకు అంత్రక్రియలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 50000కు పైగా నోట్ పుస్తకాలు, పదోవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మండుటెండలు బాటసారిల కోసం చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ, విదేశీ ప్రతినిధులతో ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సులు, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర, ఓటు హక్కు పై 5లక్షల కరపత్రాల



పంపిణీ, సామాజిక స్పృహతో సామాజిక సమస్యల పై స్పందిస్తూ అందరి హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. అక్బర్ అనిల్ కలిసి భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం ఏర్పాటు చేసి నిర్వహించిన అనేక సేవా కార్యక్ర మాలకు గాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కలెక్టర్లు, మంత్రులు, ఎస్పీ ల చేతుల మీదుగా ఉత్తమ స్వచ్ఛంద సంస్థగా, ఉత్తమ స్వచ్ఛంద సేవకులుగా 25కు పైగా ఈ ప్రాంతానికి అవార్డులు రావడం జరిగింది అంటే ఎంతో గొప్ప విషయం అన్నారు. అనంతరం అనిల్ భగత్, అక్బర్ ఖాన్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అంటే పోరాట స్ఫూర్తి అని అన్నారు. దేశం కోసం బలి దానం చేసిన వీరుల త్యాగం మరువలేనిది అని అన్నారు. భారత్ ప్రజానికానికి త్యాగ మూర్తులు ఇచ్చిన సందేశం విప్లవం అంటే బాంబులు తుపాకులు మాత్రమే కాదని విప్లవం అంటే మార్పు అని, విప్లవం అంటే అణచివేతులు, అక్ర మాలను ప్రశ్నించడం అని అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, రాం ప్రసాద్ బిస్మిల్, అష్ఫా ఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్ర బోస్ వంటి వీరులు మరణించి వందేళ్లు కావస్తున్నా దేశ యువతలో నేటికి సజీవంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజు, శ్రీనివాస్, జీడి సారంగం, ఎండి జుబేర్, జిలకర సంపత్, మండల రాజు, గడ్డం కృష్ణకాంత్, డి.జీ చొప్పదండి స్వామి, దూడపాక శ్రీనాథ్, మర్రి మహేష్, బాబా, వెంకటేష్ పాల్గొని నివాళులు అర్పించారు..

# ప్రజల అవసరాలే ధ్యేయంగా అభివృద్ధి పనులు

- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్
- 15వ వార్డు కౌన్సిలర్ పొన్నాల ప్రమీల
- సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

తెలంగాణ కెరటం మార్చి 23 గుమ్మడి దల మున్సిపాలిటీ పటాన్ చెరువు ప్రతినిధి గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో సీఆర్ఆర్ (బిఆర్ ఆర్) గ్రాంట్ 2023-24 కింద సుమారు రూ. 25 లక్షల



అంచనా వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు 15వ వార్డు కౌన్సిలర్ పొన్నాల ప్రమీల ఆధ్వర్యంలో చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ దశరథ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ, నాణ్యమైన పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కౌన్సిలర్ పొన్నాల ప్రమీల మాట్లాడుతూ వార్డులోని సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు అభి శెట్టి రాజశేఖర్ గోకర్ నిర్మల మేడిపల్లి మురళి బెంబడి సంజీవరెడ్డి మూడు చింతల నరేందర్ రెడ్డి కత్తుల రమేష్ సద్ది జైపాల్ రెడ్డి సురభి కుమార్ గౌడ్ నర్సంపల్లి రాజిరెడ్డి బ్యాగరి లక్ష్మీ గిద్దె విజయ లక్ష్మి శ్రీచూర్ణం చక్రపాణి వివిధ పార్టీల నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పుట్ట నర్సింగ్ రావు సారెడ్డి గారి వెంకట్రాంరెడ్డి పొన్నాల శ్రీనివాస్ రెడ్డి తుపాకుల రాజు షేక్ హుస్సేన్ మంద భాస్కర్ రెడ్డి చప్పటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈద్ మిలాప్ తో ఐకమత్యం జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాదిక్ అహ్మద్

ఖమ్మం , మార్చి 23 (తెలంగాణ కెరటం): భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని ఈ విషయంలో భారతదేశం మిగతా దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని , ఈద్ ముబారక్ అంటే కార్యక్రమం ద్వారా ప్రజల మధ్య ఐకమత్యం, సోదర భావం , మతసామరస్యం వెల్లి విరుస్తుందని జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాదిక్ అహ్మద్ అన్నారు. ఖమ్మం షాదీ ఖానాలో జమాఅతె ఇస్లామి హింద్ నగర అధ్యక్షులు జైనుల్ పాషా అధ్యక్షతన ఆదివారం రాత్రి జరిగిన ఈద్ మిలాప్ (పండగ కలయక) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈద్ మిలాప్ కార్య క్రమం చాలా గొప్పదని దీని ద్వారా సమాజంలో ప్రజల మధ్య ఐకమత్యం, మతసామరష్యం, సోదర బావము పెంపొందుతాయన్నారు అందుకే భారత దేశము అనేక మతాల సాంప్రదాయాల నిలయమని భిన్నత్వంలో ఏకత్వం అని దీని ప్రత్యేకత అని దీని అందరూ కాపాడుకోవాలని అన్నారు .మనందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే. మనమంతా ఒక్కటేనని, కులమతాలకు అతీతంగా ఒకరి సుఖదుఃఖాలను మరోకరు పంచుకుంటూ కలిసి మెలిసి జీవించినప్పుడే సమాజం లో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయని అన్నారు. దివ్య ఖుర్ఆన్ బోధనలు మానవాళికి ఇహంలోనూ, పరంలోనూ దారిచూపుతాయని, మంచి, చెడుల విచక్షణ చూపే ఈ గ్రంథం రమజాన్ నెలలో అవతరించిందని అందుకుగాను రమజాన్ నెలకు ప్రాముఖ్యం లభించిందని అన్నారు. ముఖ్య వక్తగా విచ్చేసిన జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ మనుషులంతా ఒక్కటేనని,




కులమతాల హెచ్చుతగ్గులు లేవని, ఉన్నదాంతో తృప్తి పడుతూ, మంచివారిగా జీవించాలి రంజాన్ ఉపవాసాలు శిక్షణ ఇస్తాయని అన్నారు. ఒకరి పండుగలు పర్వదినాలు మరోకరు పంచుకుంటే ప్రేమాను రాగాలు ఆప్యాయత అనుబంధాలు పెరుగుతాయని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహి ంచినందుకు నిర్వాహకులను అభినందించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షడు లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ భారతదేశం సర్వ మతాలకు ఒక వేదిక హిందూ, ముస్లిం, క్రిస్టియన్ , సిక్కు, జైన్ అన్ని మతాలవారు కూడా ఒకరి మతాలను గౌరవి స్తూ ఒకరి అభిప్రాయాలను ఒకరి గౌరవిస్తూనే అంతిమంగా మానవాళి శ్రేయస్సు మానవ ధర్మమే లక్ష్యంతోనే అందరు ముందుకు సాగాలి అన్నారు. ఈ కార్యాక్రమములో జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్ సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్,సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్, ఐట రీజనల్ సెక్రెటరీ మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్, జిల్లా మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్, యం పి జె జిల్లా అధ్యక్షులు ఖాసిం, లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బద్రి నాయక్, స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ మతిన్ జమాఅతె ఇస్లామి హింద్ సభ్యులు జమీల్ అహ్మద్ ఖాన్, అబ్దుల్ సమి, ఫయాజ్ ,అబ్దుల్ రజాక్ , లతీఫ్, ఇలియాస్, గౌస్,మొ యినుద్దీన్, ఇబ్రహీం షరీఫ్, హిమాదుద్దిన్, జిల్లా మహిళా అధ్య క్షురాలు అస్మా అన్జుమ్,సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫీ య అన్జుమ్, నార్త్ అధ్యక్షురాలు హుస్సేన్ బి ,సౌత్ అధ్యక్షురాలు నాజియా తబస్సుం ,వెస్ట్ అధ్యక్షు రాలు ఫర్జానా , జిల్లా మహిళా పబ్లిక్ రిలేషన్ కన్వీ నర్ హజీరా సదఫ్ సభ్యులు నస్రీన్ , సుమయ్య , షాకిరా ,రఫిఖా , ఫాతిమా , నసిమా, ఆరిఫా, జహెరా ,గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పట్టణ అధ్యక్షు రాలు అమ్రీన్ ,ముస్లిం,ముస్లిమేతరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఎల్ టి రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**మరిపెడ అదనపు ఎస్ఐ కోటేశ్వర రావు చేతుల మీదుగా రూ. 35 వేలు అందజేశారు**



తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 23 మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లచ్యా తండాకు చెందిన గూగులోత్ బాలాజీ ఇటీవల మృతి చెందాడు. మృతునిది నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఎల్ టి రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో రూ. 35 వేలు సమకూర్చారు. ఇట్టి నగదును మరిపెడ అదనపు ఎస్ఐ కోటేశ్వరరావు, సర్పంచ్ గుగులోత్ సరోజ నరేందర్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు ఆదివారం రాత్రి అందజేశారు. బాధిత పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎల్ టి రాక్ స్టార్ యూత్ సభ్యులను ఎస్ఐ అభినందించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు సరోజ నరేందర్, వార్డ్ మెంబర్ గుగులోతు లక్ష్మణ్, యువకులు అశోక్, సుధాకర్, భాస్కర్, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కెరటం
తెలుగు దిన పత్రిక
మంగళవారం 24.03.2026

# 50 వ సారి రక్తదానం చేసిన బోనగిరి శివకుమార్



తెలంగాణ కెరటం మార్చ్ 23కామారెడ్డి 50 వ సారి రక్తదానం చేసిన రక్తదాతల సేవ సమితి అధ్యక్షుడు బోనగిరి శివకుమార్ అత్యవసరంగా కామారెడ్డి లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న దోమకొండ కు చెందిన అనీమియా తో చికిత్స పొందుతున్న పండరి కి అత్యవసరంగా ఓ పాజిటివ్ గ్రూప్ గల రక్తం మూడు యూనిట్స్ అవసరం ఉండగా విషయం తెలుసుకున్న రక్తదాతల సేవ సమితి అధ్యక్షుడు బోనగిరి శివ కుమార్ (50 వ సారి) రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సేవ సమితి ప్రతినిధి శ్రీధర్ పటేల్ రక్త దాత శివ కుమార్ గురించి మాట్లాడుతూ సేవ సమితి ప్రారంభించి గత 20 సంవత్సరాల నుండి తనూ రక్త దానం చేస్తూ 24 గంటలు అందరికి అందుబాటులో ఉంటూ అత్యవసరం ఉన్న వారికి ఎన్నో వేల మందికి దాదాపు 20000 వేల మందికి రక్తం ఇప్పించి ఎన్నో ప్రాణాలను కాపాడినా శివ కుమార్ నేటి యువతకు ఆదర్శం అని కొని ఆడారు,ఈ కార్యక్రమంలో సేవ సమితి ప్రతినిధులు రంజిత్, మనోజ్ మరియు పేషంట్ కుటుంబసభ్యులు,బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుక



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (మార్చి 23):నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండల కేంద్రంలో సోమవారం భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాడూరు మండల సహాయ కార్యదర్శి దాంగట్ల వెంకటస్వామి, తాడూరు గ్రామ శాఖ సహాయ కార్యదర్శి జి సత్యం, ఏ మధులేటి, పెద్ద నారాయణ జాజాల రాములు, జటమోని శ్రీరాముల, జటమోని జంగయ్య పిట్టల బాల రాము,రెడ్డి రాములు పిట్టల బాలస్వామి, ఎరుకలి తమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల వేగానికి స్పీడ్ బ్రేకర్లు అడ్డుకట్ట వేసిన మున్సిపల్ సిబ్బంది



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 23):టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు ఁ అచ్చంపేట ఏ మ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు సోమవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు సూచన మేరకు పట్టణంలో 20 వ వార్డ్ మారుతీ నగర్ లొ వాహనాలు అతి వేగంగా వచ్చి అను నిత్యం ప్రమాదాలు జరుతునందున వాహనాల వేగం నియంత్రణ కోసం కాలనీ లొ స్పీడ్ బ్రేకర్లులను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లొమారుతీ నగర్ 20 వ వార్డ్ ఇంచార్జి మందుల లక్ష్మన్ బాబు మరియు జంగయ్య లక్ష్మయ్య గౌడ్, హరీష్, ప్రవీణ్ చిరు, పరమేష్, వేణు, కార్యకర్తలు, కాలనీ వాసులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళా సాధికారత ఎగ్జిబిషన్

## దేవదారి కుంట గ్రామానికి చెందిన మహిళ తయారు చేసిన వస్తువుల ప్రదర్శన




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 23): నేటి సోమవారం న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళా సాధికారిక ఎగ్జిబిషన్ ప్రదర్శన నిర్వహించడం జరిగింది.స్త్రీలు తమ జీవిత నిర్ణయాలను తామే తీసుకునేలా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మరియు విద్యాపరంగా బలోపేతం కావడం. విద్య, సమాన హక్కులు, ఆర్థిక స్వాతంత్ర్యం, మరియు నిర్ణయాధికారంలో భాగస్వామ్యం ద్వారా లింగ సమానత్వాన్ని సాధించడం దీని ప్రధాన లక్ష్యం. తెలంగాణ వంటి రాష్ట్రాల్లో డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, శిక్షణ ద్వారా ఉపాధి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక బలోపేతానికి మహిళా సాధికారిక కోసం కృషి చేస్తోంది.అందులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునూతల మండలం దేవదారికుంట గ్రామానికి చెందిన మహిళ కాట్రావత్ లక్ష్మి కుట్టు మిషన్ నేర్చుకొని ఒకరి దగ్గర ఏడాది పాటు కుట్టు మిషన్ పని చేసిన తర్వాత సొంతగా మిషన్ కొనుకొని చినగా డ్రెస్సులను కుట్టడం ప్రారంభించింది. కాలక్రమంగా డ్రెస్ తో పాటు జూట్ బ్యాగులు తయారీలో శిక్షణ తీసుకొని స్వయంకృషితో పట్టుదలతో లక్ష్మి మహిళా సంఘాల సహకారంతో పాటు భర్త కాట్రావత్ శివ సహకారం ఉండడంతో జ్యూట్ బ్యాగులను తయారుచేసి మార్కెటింగ్ చేయడం ప్రారంభించింది.

# ఆసుపత్రిలో రోగి వద్ద పుస్తెల తాడు అపహరించిన గుర్తుతెలియని మహిళ



తెలంగాణ కెరటం నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 23):నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో దొంగతనం ఘటన సోమవారం వెలుగు లోకి వచ్చింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళను నమ్మించి నగలు దోచుకున్నారు. బాధితురాలు అందించిన వివరాలు ప్రకారం గుర్తుతెలియని మహిళ నిందితురాలు ఆసుపత్రిలో ఆయా వేషంలో వచ్చి "బంగారు తాడు మెడలో ఉంచుకోవద్దు" అంటూ నమ్మించి కాల్ చేసిందని నగలుసుమారు 2 తులాల బంగారు పుస్తెలతాడు అపహరించుకు వెళ్లిందని బాధితురాలు తెలిపింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి వెళ్లి, ఘటన మొత్తం సీసీ కెమెరాల్లో రికార్డు అయిందని,సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు వేగవంతం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.నిందితురాలి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని,ఆసుపత్రుల్లో అపరిచితులపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# బిజెపి నేతలను అరెస్టు చేసిన పోలీసులు

## అక్రమ అరెస్టును ఖండించిన బిజెపి నేతలు




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 23): బిజెపి రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు అవినీతి అరాచక కమిషన్ల పాలన సా గిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సోమవారం అసెంబ్లీ ముట్టడినే చేసేందుకు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పిలుపునియ్యగా ఆ కార్యక్రమాన్ని భగ్నం చేయడం కోసం ఆదివారం అర్ధరాత్రి 11 గంటలకు నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమరాబాద్ మండలం బిజెపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ అక్రమ అరెస్టు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అసెంబ్లీ ముట్టడి ని అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రజాస్వామికంగా వ్యవహరిస్తుందని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించేందుకు కార్యక్రమాన్ని నిర్వహిస్తే దాన్ని భగ్నం చేసేందుకు ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని రాత్రికి రాత్రి అరెస్టు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఎన్ని అరెస్టులు చేసినా ప్రజా సమస్యలపై పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోలి రాజు, నోముల చంద్రయ్య గౌడ్, భోగరాజు, శంకర్ నోముల చిన్న శంకర్ గౌడ్, ముద్దనూరు లక్ష్మణ్, తదితరులు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

# భూదాన్ భూముల కేసులో మరో నలుగురి అరెస్ట్




ఖమ్మం అర్బన్, మార్చి 23 (తెలంగాణ కెరటం): ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలోని భూదాన్, ప్రభుత్వ భూములపై అక్రమ వ్యాపారాలకు, ఆక్రమణలకు పాల్పడిన వారి పై జతీ. చీశీ. 101/2026, ఖ/రా 111 (1) (ఆఆ), 318(4) తీ/ష 3(5) శీట దీచీూ 2023 క్రింద గతంలో ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసులో మరో నలుగురిని అరెస్టు చేశారు. కల్తీ రామచంద్రయ్య , బాణాల లక్ష్మణ , చిప్పనపల్లి వీరయ్య, కుంజా కృష్ణయ్య ను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. ఆయా కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అదేవిదంగా ఈ కేసు లో ప్రధాన నిందుతులైన పోలెబోయిన ముత్తయ్య, బల్లి శ్రీనివాస్, కొప్పెర వెంకన్న, కొట్టే బసు, సంపంగి వెంకటాచలం లను మెజిస్ట్రేట్ అనుమతి తో పోలీస్ కస్టడీపై తీసుకొచ్చి విచారించిన అనంతరం సోమవారం తిరిగి జ్యుడీషియల్ రిమాండుకు తరలించడం జరిగిందని అన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు పదహారు (16) మంది నిందుతులను అరెస్ట్ చేయడం జరిగిందని, నిందుతుల అక్రమ అస్తులను గుర్తించి వాటిని చట్ట ప్రకారంగా స్వాధీనం పర్చుకొనుటకు ప్రక్రియ కొనసాగుతుందని ఏసీపీ తెలిపారు.

# అచ్చంపేట వ్యవసాయ మార్కెట్లో వేరుశనగ ధర 8,697 రూపాయలు




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 23): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్లో సోమవారం వేరుశనగర గరిష్టంగా 8,697 పలికింది మార్కెట్కు 1,441 క్వింటాళ్లు వేరుశనగరాగా కనిష్ట ధర 5,001, మోడల్ ధర 7,109, గా నమోదయింది. అలాగే మినుములు గరిష్టంగా 8,406, మొక్కజొన్న 1,702 గా ధర పలికాయాని మార్కెట్ అధికారులు వెల్లడించారు.

# రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (మార్చి 23): రైతు భరోసా పథకం డబ్బులు పొందాలంటే మార్చి 25 వరకు దరఖాస్తు చేయవచ్చునని, ఫిబ్రవరి 28 వరకు కొత్త పట్టాదార్ పాస్బుక్ పొందిన రైతులు ఇప్పటివరకు రైతు భరోసా పొందిన బ్యాంక్ వివరాలు నమోదు చేసిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అప్లికేషన్ ఫామ్ తో పాటు పాసుబుక్కు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్బుక్ జిరాక్స్, మొబైల్ నెంబర్ తదితర వివరాలు సమర్పించాలని వ్యవసాయ అధికారి కృష్ణయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీ మల్లన్న జాతర భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా



తెలంగాణ కెరటం మార్చి 23 పటాన్ చెరువు మండలం అత్యంత భక్తి శ్రద్ధలతో మల్లన్న జాతర జరిగింది ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో పటాన్చెరు ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డి మాజీ కార్పొరేటర్ మెట్టే కుమార్ పాల్గొని జాతర నిర్వహణను అభినందించారు.అలాగే నరసింహ గౌడ్ కాటా సుధ ఇతర ప్రముఖ నాయకులు పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని జాతరను విజయవంతం చేశారు.జాతర సందర్భంగా నిర్వహించిన పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తుల రద్దీతో ఐలాపూర్ గ్రామం ఉత్సాహభరితంగా మారింది. ఈ వేడుకలు గ్రామంలో ఐక్యత, ఆనందం భక్తి భావాలను మరింత బలపరిచాయి.

# ప్రజావాణిలో ప్రజల సమస్యల పట్ల చట్టపరమైన పరిష్కారానికి తక్షణ కృషి జిల్లా ఎస్పీ .కె నరసింహా ఐపిఎస్



తెలంగాణ కెరటం సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 23. సూర్యాపేట జిల్లా పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి నరసింహ జిల్లా పోలీస్ కార్యాలయం నందు పిర్యాదుదారులతో మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన పిర్యాదుదారుల నుండి పిర్యాదులు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తక్షణ ఆదేశాలు, సూచనలు చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు బరోసా కల్పించాలి అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

తెలంగాణ కెరటం
తెలుగు దిన పత్రిక
మంగళవారం 24.03.2026

# ప్రజావాణి దరఖాస్తులు, పెండింగ్ ఫైళ్ళను తక్షణమే పరిష్కరించాలి

**అన్ని వసతి గృహాలలో పక్కాగా కామన్ డైట్ మెనూ పాటించే విధంగా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలి**
**షెడ్యూల్ ప్రకారం విద్యార్థిని విద్యార్థులు, వంట సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించాలి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్,**

తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 23 మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ అన్ని విభాగాల జిల్లా అధికారులు, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ స్వయంగా గూగుల్ మీట్ ద్వారా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు తీసుకొని వారి యొక్క వినతులను సవివరంగా విని సంబంధిత విభాగాల అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్ ఫైళ్లను, ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి తక్షణమే క్లియర్ చేయాలని, కార్యాలయాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు జవాబుదారీ తరంగా ఉంటూ సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పిల్లలతో కలిసి బ్రేక్ ఫాస్ట్ ,భోజనం, డిన్నర్ చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే వెంటనే పరిష్కరించాలని తెలిపారు.ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దారులు, కచ్చితంగా వసతి గృహాలను తనిఖీ చేసి, కామన్ డైట్ మెనూ, త్రాగునీరు, దుస్తులు, తదితర సౌకర్యాలను కచ్చితంగా తనిఖీ చేయాలని, వసతి గృహాలలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేసి అందుకు సంబంధించిన "కీ "సంబంధిత అధికారి వద్ద ఉంచుకోవాలని సూచించారు, ప్రతి మెనూ గూగుల్



ఫోటో, జియో ట్యాగింగ్, తేప్పించుకోవాలని, షెడ్యూల్ ప్రకారం ఆర్బిఎస్కే, వైద్య క్యాంపుల ద్వారా పిల్లలకు భోజనం సిద్ధం చేసే సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లో ఫుడ్ పాయిజన్ కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు.ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన ఆవుల పద్మ తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినదని అధికారులు తెలియజ ేయగానే తమకు ఉన్న పాత ఇల్లును కూల్చివేశామని కానీ ఇప్పుడు అది వేరే స్టేజీ లో ఉందని మంజూరు చేయలేదు తమకు పూర్వం ఎటువంటి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని తమ సమస్య పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.మహబూబాబాద్ మండలం శనిగపురం గ్రామానికి చెందిన ఉప్పలయ్య తనకు శనిగపురం గ్రామ శివారులో ఉన్న సర్వే నెంబర్లలోని భూమిని ఆన్ లైన్ చేసి తనకు కొత్త పట్టా పాసుపుస్తకము ఇప్పించగలరని అన్నారు. మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామానికి చెందిన కె.వెంకటాద్రి 2023 సంవత్సరంలో ప్రమాదం జరిగి కుడి కాలు, చేయి విరిగిందని తనకు సదరం ద్వారా జారీచేసిన సర్టిఫికేట్ ద్వారా వికాలాంగుల పించను ఇప్పించగలరని కోరారు.గార్ల మండల కేంద్రానికి చెందిన సుందర్ తాను పుట్టుకతోనే వికాలాంగుడినని తాను చిన్నపాటి ఉద్యోగంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉన్నదని తనకు గార్ల మండల కేంద్రంలో సి.ఎస్.సి కేంద్రానికి అనుమతించి తన కుటుంబం ఆర్థికంగా తోడ్పాటు అందించాలని కోరారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి లో వచ్చిన ( 146 ) దరఖాస్తులను సంబందిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపా లన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 8వ రోజుకు ఇండ్ల స్థలాల పోరాటం

**--- ప్రధాన సమస్యను పట్టించుకోని యూనియన్ నాయకులు**
**--- యూనియన్ల కతీతంగా జర్నలిస్టులు పోరాటానికి సిద్ధం కావాలి**

ఖమ్మం, మార్చి 23 (తెలంగాణ కెరటం) : జిల్లా మంత్రులు జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు గత ప్రభుత్వం ఇచ్చిన 23.02 ఎకరాల భూమిని ఇళ్ల స్థలాలుగా అప్పగించాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సీనియర్ జర్నలిస్ట్ కొరకొప్పుల రాంబాబు రిలే నిరాహార దీక్ష సోమవారం నాటికి 8వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కొరకొప్పుల రాంబాబు మాట్లాడుతూ... జర్నలిస్టులందరూ తమ కుటుంబ సభ్యులుగా భావించే జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వాలు ఇచ్చిన హామీని అమలు చేసుకునేందుకు ముందుకు రాకపోగా అందరి ఇళ్ల స్థలాల కై పోరాటం చేస్తున్న వారికి మద్దతు తెలపకపోవడం చాలా బాధాకరమన్నారు. పోరాటం చేయండి ఇళ్ల స్థలాలు రావని గత రెండున్నర దశాబ్దాల కాలంగా అర్హులైన జర్నలిస్టులందరికీ తెలిసిన విషయమే. యూనియన్లు ఆయా సంఘాల కార్యక్రమాలకు, సభలు సమావేశాలకు జర్నలిస్టులను వాడుకోవడమే కానీ వారి ప్రధాన సమస్య ఇండ్ల స్థలాల సమస్యను తీర్చేందుకు ముందుకు రావడం లేదని విమర్శించారు. సమాజంలో ప్రతి సమస్య పరిష్కారం కావాలంటే పోరాటం చేయక తప్పడం లేదని, అదే తరహాలో నేడు ఆశా కార్యకర్తల జీతాలను పెంచేందుకు ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు చేయాలని ఖమ్మం మంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడం జర్నలిస్టులకు కనవడటం లేదా అని ప్రశ్నించారు. నాయకుల మాటలు నమ్మి ఇప్పటికే రెండున్నర దశాబ్దాల కాలం వేూన పోయావని ప్రతి జర్నలిస్ట గమనించాలన్నారు. సమాజంలో ప్రజలందరి సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాల అమలు కోసం, జీతభత్యాలు లేకపోయినప్పటికీ, కాల పరిమితి లేకుండా రాత్రింబగళ్లు కష్టపడి జర్నలిస్టులు పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులను మోసం చేసే ప్రభుత్వాలు భవిష్యత్తులో మనుగడను కొనసాగించలేవని పేర్కొన్నారు. భార్యా, పిల్లలు, కుటుంబ నేపథ్యాన్ని వదిలి గత ఎనిమిది రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ యూనియన్లు, నాయకులు గుర్తించకపోవడం వారి విజ్ఞతకే




వదిలేస్తున్నానని తెలిపారు. మార్చి 31 అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే పోరాటాన్ని రిలే నిరాహారదీక్ష గా కొనసాగిస్తానని, కొన్ని సందర్భాల్లో జర్నలిస్టులు స్వతంత్రంగా ఆలోచించి తమ సమస్యగా పరిష్కారానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# పోక్సో కేసులో నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.15,000 జరిమానా విధింపు


తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 23: అభినందించారు.అభం శుభం తెలియని చిన్నారుల జోలికొస్తే చట్టం ఊరుకోదని, కాలం గడిచినా నేరస్తులకు శిక్ష తప్పదని యెల్లారెడ్డి పోలీసులు నిరూపించారు. 2021లో సాతెల్లీ గ్రామంలో జరిగిన అఘాయిత్య కేసులో, నిందితుడికి 20 ఏళ్ల కఠిన శిక్ష పడేలా చేసి బాధితురాలికి న్యాయం అందించారు. 'పిల్లల రక్షణే మా ప్రాధాన్యత.. ఆపదలో ఉన్నవారు ధైర్యంగా పోలీసులను ఆశ్రయించండి, మేము మీకు అండగా ఉంటాం' అంటూ జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ ప్రజల్లో భరోసా నింపారు. సాక్ష్యాధారాలతో నిందితుడిని బోనులో నిలబెట్టి 20 సంవత్సరాలు జైలుకు పరిమితమయ్యేలా చేసిన పోలీసుల కృషి, చట్టంపై సామాన్యులకు ఉన్న నమ్మకాన్ని మరింత రెట్టింపు చేసింది.వివరాల్లోకి వెళ్తే..21-03-2021 (ఆదివారం) నాడు స్కూల్‌కు సెలవు ఉండటంతో బాధిత బాలిక ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో, సాతెల్లీ గ్రామానికి చెందిన చాకలి లక్ష్మణ్ (తండ్రి: సంగయ్య) బాలికను బలవంతంగా తన ఇంట్లోకి తీసుకువెళ్లి లైంగిక దాడికి ప్రయత్నించాడు. సాయంత్రం మార్కెట్ నుండి తిరిగి వచ్చిన తల్లికి బాలిక జరిగిన విషయాన్ని తెలిపింది. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని నిందితుడు బెదిరించినట్లు బాలిక వెల్లడించింది.ఈ ఘటనపై బాధితురాలి తల్లి యెల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.బాధితురాలు, కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలను విచారించి నిందితుడు చాకలి లక్ష్మణ్, 30 సం: (తండ్రి: సంగయ్య, సాతెల్లీ గ్రామం)ను అరెస్ట్ చేశారు. అనంతరం అన్ని రకాల సాక్ష్యాధారాలు సేకరించి పోక్సో చట్టం కింద కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు.కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించిన గౌరవ జిల్లా న్యాయమూర్తి డా. సి హెచ్.వి వి ఆర్ వరప్రసాద్ కేసు రుజువు అయిందని తేల్చి, నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 15,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.ఈ కేసును సమర్థంగా విచారణ చేసిన అప్పటి ఎస్‌హెచ్‌ఓ ఇస్మాయిల్, ఏఎస్ఐ, డీఎస్పీ కె. శశాంక్ రెడ్డి, పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కె. శేషు, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ శ్రీ బి. మహేష్, సీఐ శ్రీ డి. రాజా రెడ్డి, డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ



రామేశ్వర్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ జి. సాయిలుని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి - ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ఖమ్మం, మార్చి 23 (తెలంగాణ కెరటం): ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన నడ్డి చందు తనకు లంగ్ క్యాన్సర్ వచ్చిందని, వైద్య చికిత్స నిమిత్తం సిఎంఆర్ఎఫ్ నుంచి నిధులు



మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంహెచ్ఓ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామానికి చెందిన డి. చిన్న వెంకయ్య సర్వే నెంబర్ 175/ఘ లో వారసత్వ భూమి 17 ఎకరాల 30 గుంటల భూమి ఉందని, అందులో 7 ఎకరాల 3 గుంటల భూమి కొందరు ఆక్రమించుకున్నారని, దీనిని విచారించి, వారసత్వ హక్కులను పరిశీలించి తమ భూమిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తగుచర్యలు తీసుకోవాలని కామేపల్లి తహసీల్దార్ ను ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం గోపయిగూడెం గ్రామానికి చెందిన షేక్ పెంటు సాహెబ్ తనకు వికలాంగుల ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డీఓ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన సామాజిక కార్యకర్త కే. వెంకన్న కొత్త బస్టాండ్ బైపాస్ రోడ్డులో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారని వీటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్బా.. ప్రయివేటు క్లబ్బా..

- **అక్రమ వసూళ్లు -- లెక్కలపై అనుమానాలు**
- **తాళాలు కొద్దిమందికే.. ఇతర జర్నలిస్టులకు ప్రవేశం నిరాకరణ**
- **కలెక్టర్ తక్షణ విచారణ చేయాలి**
- **టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్-2843) డిమాండ్**

ఖమ్మం, మార్చి 23 (తెలంగాణ కెరటం): ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో జరుగుతున్న వ్యవహారాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. జర్నలిస్టుల ఉమ్మడి వేదికగా ఉండాల్సిన ప్రెస్ క్లబ్‌ను కొందరు వ్యక్తులు తమ ఆధీనంలోకి తీసుకుని 'ప్రైవేట్ క్లబ్'లా నడుపుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్-2843) జిల్లా కమిటీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి



నానబాల రామకృష్ణలు లోకల్ బాడీస్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సభ్యత్వాల పేరుతో రూ. 1000 నుంచి రూ. 3000 వరకు ఎటువంటి నిబంధనలు, రశీదులు లేకుండా అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని నేతలు ఆరోపించారు. ఈ నిధులపై ఎటువంటి లెక్కలు, ఖాతాలు వెల్లడించకపోవడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. ఇప్పటివరకు క్లబ్ నిధులపై ఆడిట్ నిర్వహించలేదని, లెక్కలు అడిగితే బెదిరింపులకు దిగుతున్నారని విమర్శించారు. ప్రెస్ క్లబ్ తాళాలు కూడా కొద్దిమంది వ్యక్తుల వద్దే ఉండటం, ఇతర జర్నలిస్టులకు ప్రవేశం నిరాకరించడం, వాట్సాప్ గ్రూపుల్లో ఇతర యూనియన్ ప్రతినిధులకు అడ్మిన్ హక్కులు ఇవ్వకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని టిడబ్ల్యూజెఎఫ్ నేతలు తెలిపారు. ఇటీవలి కాలంలో జర్నలిస్టులను అడ్డుకోవడం, బెదిరించడం వంటి ఘటనలు చోటుచేసుకోవడం ప్రెస్ స్వేచ్ఛపై నేరుగా దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణం జోక్యం చేసుకుని ప్రెస్ క్లబ్‌లో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమ వసూళ్లపై ఆడిట్ నిర్వహించి లెక్కలు బహిర్గతం చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ సమాన హక్కులు కల్పించాలని టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్-2843) నేతలు డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, నగర అధ్యక్షులు గెంటేల కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, నాగకృష్ణ, శ్రీధర్, వెలిగొండ వెంకట్, రవి, మొగిలి నాగేశ్వర రావు, ఎం.ఎస్. చిన్ని, మామిడాల వీరబాబు, తానంగి భిక్షం, పాగ యోనా, తిరుపతి కొండలరావు, పి.శ్రీను, సవల బాలరాజు, నీరుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మశ్రీ శ్రీ శ్రీ శివయోగి శివాచార్య తంగడపల్లి అప్పగారి జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 23 : చటస్థల బ్రహ్మ శ్రీ శ్రీ శ్రీ శివయోగి శివాచార్య ఒక 108 తంగడపల్లి అప్పగారి 31 జన్మదిన సందర్భంగా మాజీ ఫుడ్ ప్రాసెస్ చైర్మన్ మఠం బిక్షపతి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సమాజం తాత్కాలిక అధ్యక్షుడు విభూతి నాగభూషణం, తెలంగాణ రాష్ట్ర ట్రెజరర్ జగిత్యాల జగదీష్, తెలంగాణ రాష్ట్ర సమాజం జాయింట్ సెక్రటరీ మడపతి పరమేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామలింగరాజు, సికింద్రాబాద్ రాజు, సంగారెడ్డి జంగం, సమాజం చంద్రయ్య స్వామి అడ్వకేట్, బీసీ సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా అడ్వైజర్ తాండూర్ మఠం చంద్రశేఖర్ స్వామి, మడపతి రాజేశ్వర్ స్వామి, బీసీ సంక్షేమ సంఘం జర్నల్ సెక్రటరీ, ఉత్తమ పూజారి అవార్డు గ్రహీత ఉగాది వీరి సంగయ్య స్వామి, బడెంపేట దేవస్థానం ఈవో శివ రుద్రప్ప రాచన్న స్వామి, పూజలు జగదీష్ స్వామి, చెన్నయ్య స్వామి, డాక్టర్ జంగం బారత్, బీసీ సంక్షేమ సంఘం సంగారెడ్డి అధ్యక్షులు సంఘం అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున ఇతర జంగమ సమాజం సభ్యులు, వీరశైవ సమాజం, లింగ బలిజ సమాజం సభ్యులు తదితరులు పాల్గొని జన్మదిన కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు అడ్వకేట్, జంగమ సమాజం, బీసీ సంక్షేమ సంఘం అడ్వైజర్ చంద్రయ్య స్వామి తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి.

**అదనపు కలెక్టర్ అమరేందర్, శ్యాం ప్రసాద్ లాల్**

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 23): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్లు అమరేందర్, శ్యాం ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు జిల్లా కేంద్రంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 34 ఫిర్యాదులు అందాయని, వీటిని సత్వరం పురస్కరించి బాధితులకు న్యాయం చేయాలని వారు



సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదన కలెక్టర్ లతోపాటు ఏవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి మార్చి 23 జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కొరకు వచ్చిన వారి ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 135 పిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని, అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను




పెండింగ్ ఉంచకుండా నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ శాఖ ల వారిగా డి పి ఓ ,పంచాయతీ రాజ్, గృహ నిర్మాణము డీఆర్‌డీఏ, ప్రణాళిక శాఖ, భూ సేకరణ విభాగాలకు చెందిన అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై వివరణ ఇవ్వాలని కోరారు. వారంలోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్‌లో ఉన్నవి వంటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అధికారులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ, జిల్లా స్థాయిలో రోజువారీ షెడ్యూల్ ప్రకారం ప్రజలు,.ప్రజా ప్రతినిధులునిర్వహించిన కార్యక్రమాలను తప్పని సరిగా ఫోటోలు పంపించాలని సూచించారు. ప్రతి రోజూ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు , వివరాలను కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని, ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ రెవెన్యూ రాజేశ్వరి ,జడ్.పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "అడవులను కాపాడితేనే దేశం సుస్థిరంగా ఉంటుంది"

-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,డ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర






తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 23: అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ అటవీ దినోత్సవం, పిచ్చుకల దినోత్సవం పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ముందుగా కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ కార్యాలయం నుండి డిగ్రీ కళాశాల వరకు అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, "మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెంపొందించవచ్చని కళాశాలలో ఉన్న ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ప్రతి పుట్టినరోజున ఒక మొక్క నాటడం అలవాటు చేసుకోవాలి" అని సూచించారు. "అటవీ సంరక్షణే దేశ సంరక్షణ" అనే నినాదంతో ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. పిచ్చుకల సంరక్షణపై కూడా దృష్టి సారించాలని, ఇంటి వద్ద నీటి గిన్నెలు ఉంచడం, చిన్న గూళ్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, "ప్రాణవాయువు లేకుండా మానవ జీవనం సాధ్యం కాదు. అడవులు, చెట్లు మన జీవనాధారాలు. ప్రకృతిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది" అని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దాన్ని సంరక్షించాలని, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో ముందుండాలని పిలుపునిచ్చారు. అటవీ శాఖ అధికారిణి నిఖిత, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ప్రిన్సిపల్ తదితర అధికారులు పర్యావరణ పరిరక్షణకు తమ మద్దతు తెలిపారు. పోలీస్, అటవీ శాఖ అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సమావేశం లో సారధి కళాకారులు తమ గీతాలతో "చెట్టు చెట్టమ్మను నేను... చెట్టును నేనురా... మనిషి మనుగడకు జీవం పోసే అమ్మ" వంటి నినాదాలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అటవీ సంరక్షణ, పరిరక్షణ పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి కామారెడ్డి జిల్లా గారి చే జారీ చేయనైనది.

# 90 లక్షల నిధులతో మహిళా సంఘాల భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

**కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్**

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 23 : జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట, మోతే గ్రామాల్లో ఒక్కో మహిళ సంఘం10 లక్షల చొప్పున, రూరల్ మండలం తిమ్మాపూర్ లో 20 లక్షలతో రెండు, పోరండ్ల గ్రామంలో 20 లక్షలతో రెండు, సోమనపల్లి గ్రామంలో 10 లక్షలతో ఒకటి, తాటిపల్లి గ్రామంలో 20 లక్షలతో రెండు మహిళా సంఘాల నూతన భవనాల నిర్మాణానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగిత్యాల పట్టణానికి రైల్వే స్టేషన్ కు అతి దగ్గరగా ఉన్న అంబర్పేట గ్రామ అటవీ ప్రాంతంలో అర్బన్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చి కఠిన నిబంధనలు పెట్టడం వల్ల ఉపాధి హామీ కూలీలకు గ్రామాల అభివృద్ధికి ఆటంకంగా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అండగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. జగిత్యాల దగ్గరలో ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా వృత్తి విద్య కోర్సులో నైపుణ్యం సాధించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. పేదల సొంతింటి కల సాకారం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని జగిత్యాల నియోజకవర్గానికి 3500 మంజూరు అయ్యాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి రైతు పక్షపాతి ప్రభుత్వం



అని అన్నారు. ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి గారితో కలిసి పనిచేసి జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు. మహిళలకు మహిళా సంఘాల భవనాలతో పాటు 30 లక్షలతో గోదాం నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం, అవసరమైనపుడు శుభ కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఆరు కిటికీలతో ప్లాన్ రూపొందించడం జరిగిందన్నారు. జగిత్యాల మండలానికి 35 మహిళా సంఘ భవనాలు మంజూరు కావడం ఆనందదాయకం అని, తెలంగాణ రాష్ట్రం జీఎస్టీ రూపంలో కేంద్రానికి చెల్లించే పన్నుల్లో 41 శాతం రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన వాటా మాత్రమే కేంద్రం నుండి మంజూరు చేస్తుందని తెలిపారు. తాటిపల్లి గ్రామంలో మహిళా సంఘాల అభ్యున్నతికి సోలార్ యూనిట్ మంజూరు చేయడం జరిగిందని, తద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే నూతన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎంపీఓ వాసవి, సర్పంచులు గంగాధర్, మహేష్, నక్క హరీష్, చెవుల గంగన్న, బొలిశెట్టి గంగారెడ్డి, ఏఈలు రాజమల్లయ్య, విజయ్, ఆర్ ఐలు నరేందర్, భూమయ్య, నాయకులు దామోదర్ రావు, ఎల్లారెడ్డి, నక్కల రవీందర్ రెడ్డి, బాల ముకుందం, రౌతు గంగాధర్, సందీప్ రావు, ములసపు మహేష్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళ సంఘాల సభ్యులు, అధికారులు, ఏపీఎం, తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ కళాశాలలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు






తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 23 : మేరా యువ భారత్, నెహ్రూ యువ కేంద్రం జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం భగత్ సింగ్ వర్ధంతి, సాహితీ దివాన సందర్భంగా రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు భగత్ సింగ్ చేసిన పోరాటాన్ని కొనియాడారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో కలిసి స్వచ్ఛ భారత్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం జగిత్యాల జిల్లా నిర్వహకులు భూమేష్, గణేష్, రామక్రిష్ణ డిగ్రీ కళాశాల డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్, వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కు నివాళులర్పించిన భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 23 : జగిత్యాల పట్టణంలోని తాహసిల్ చౌరస్తా మోచి బజార్ వద్ద భగత్ సింగ్ విగ్రహానికి సోమవారం భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు ఆధ్వర్యంలో నాయకులు ప్రయాగ నుండి తెచ్చిన గంగాజలంతో శుద్ధిచేసి, పూలవమాలలు వేసి పుష్పాభిషేకంతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, చిట్ల గంగాధర్ లు మాట్లాడుతూ.. భగత్ సింగ్ భారత స్వాతంత్ర ఉద్యమంలో గొప్ప విప్లవకారుడని, "విప్లవం వర్ధిల్లాలని" నినాదం ఇచ్చాడని అన్నారు. కేవలం 23 సంవత్సరాల వయసులోనే భారత దేశ స్వేచ్ఛ స్వాతంత్రం కోసం ఉరితాడును ముద్దాడిన త్యాగశీలి అని కొనియాడారు. దేశభక్తుల కుటుంబంలో జన్మించిన భగత్ సింగ్ చిన్నతనం నుండి దేశభక్తి ఆంగ్లేయులను ఎదిరించాలని ఆలోచన కలిగి ఉండేవాడని అన్నారు. విప్లవకారుల చర్యలను అనచడానికి బ్రిటిష్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టానికి వ్యతిరేకంగా కేంద్ర శాసనసభలో బాంబులు విసిరి, కరపత్రాలు వెదజల్లి తన నిరసన తెలియజేశాడని గుర్తు చేశారు. భగత్ సింగ్ తో పాటు రాజ్ గురు, సుఖదేవ్ లకు ప్రభుత్వము ఉరిశిక్ష విధించిన ఉరికొయ్యలను ముద్దాడి "ఇంక్విలాబ్ జిందాబాద్"అంటూ భరతమాత ఒడిలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన యోధులను కొనియాడారు. వీరి బలిదానం నాటి అనేక మంది యువకులకు స్వాతంత్ర స్ఫూర్తిని కలిగించిందని, నేటి యువత కూడా వీరిని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలను కొనసాగించాలని, మాతృ దేశ రక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 22,వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి, కార్యదర్శి సింగం గంగాధర్, వేముల దేవరాజం, నరేందుల శ్రీనివాస్, మామిడాల రాములు, నల్ల రవి, కండ్లపల్లి రాజేశ్వరరావు, సింహరాజు సూర్యనారాయణ, గాధసు భూమన్న, కాసారపు లక్ష్మీనారాయణ, బొందుకూరి శ్రీనివాస్, కొత్తకొండ బాలన్న, తునికి అంజన్న, నేషనల్ టైలర్ రవి, సిరిపురం గంగారం, ఆర్ఎస్ఎస్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 23 : కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ గా నూతనంగా ఎన్నికైన తిరుమల వసంత గంగాధర్ ను సోమవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా టీం యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన కోరుట్ల పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం మద్దతుతో జువ్వాడి సోదరుల నాయకత్వంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్, నూతన పాలక వర్గం ఆధ్వర్యంలో కోరుట్ల అన్ని రంగాల్లో సర్వతోముఖాబివృద్ధి జరగడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి ఎడ్ల నవీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ (వెంకటాపూర్), మెట్‌పల్లి మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మిట్టపల్లి భూమేష్, మల్లాపూర్ మండల ఉప సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి బానావత్ శ్రీనివాస్ నాయక్, చిలువేరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా నాగులమ్మ జాతర మహోత్సవం

**కొలిచే భక్తులకు కొంగు బంగారంగా నాగులమ్మ**
**పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 23 : కొలిచే భక్తులకు కొంగు బంగారంగా నిలిచే కోరుట్ల మండలంలోని నాగులపేట నాగులమ్మ జాతర మహోత్సవం సోమవారం వైభవోపేతంగా నిర్వహించారు. నాగులమ్మ జాతర మహోత్సవశీలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరై భక్తిప్రపత్తులతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. నాగులమ్మ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన జువ్వాడి కృష్ణారావు కు అర్చకులు బ్రహ్మన్నగారి శంకర్ శర్మ, బ్రహ్మన్నగారి కిషన్ శర్మ వేదోక్తంగాపూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నాగులమ్మ అమ్మ దయ ఉంటే ప్రజలశీతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండేలా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్లమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మంతెన గంగనర్సయ్య, స్వామి, అరెల్లి వెంకటి, వెంకటేష్ గౌడ్, శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి లో 96 దరఖాస్తులు - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 23: కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివిధ సమస్యలపై వచ్చిన ఆయా శాఖలకు సంబంధించిన 96 అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి తక్షణమే స్పందించి పరిష్కరించాలనిఆదేశించారు. ప్రజావాణిలో యాకల్ప్ మధుమోహన్, సీఈఓ చందర్, ఆర్ డి ఓ వీణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 23: వెటర్నరీ, పశు సంవర్ధక అధికారి (ద్వాహో) మునిసిపల్ కమిషనర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో జంతు జనన నియంత్రణ (అనిమల్ బర్త్ కంట్రోల్ -- ఏబీసీ) కార్యక్రమాన్ని అత్యవసరంగా, కేవలం రెండు రోజుల్లోనే ప్రారంభించాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో లేని అవసరమైన ఔషధాలను వెంటనే కొనుగోలు చేసి, వాటి లభ్యతను నిరంతరం నిర్ధారించాలని ఆదేశించారు. అదేవిధంగా, ఏబీసీ కార్యక్రమాన్ని ఆలస్యం లేకుండా ప్రారంభించి, ముందుగా డొమకొండలో అమలు చేయాలని స్పష్టంగా పేర్కొన్నారు. సంబంధిత జిల్లా అధికారులు ఈ ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.

## ఘనంగా సురభి నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు

### ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ, వృద్ధులకు అన్నదానం





తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 23 : బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు కోరుట్ల పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సురభి నవీన్ అభిమానులు, బిజెపి, బిజేవైఎం నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం పట్టణంలోని శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని సురభి నవీన్ కుమార్ నివాసంలో కేక్ కట్ చేసి, పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్ లకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేసి, అనంతరం మల్లాపూర్ మండలం సాతారం నివేదిత వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ బిజెపి, బిజేవైఎం, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్తమ మహిళా అవార్డు అందుకున్న - మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 23: హైదరాబాద్ రవీంద్రభారతి లోని ఏర్పాటుచేసిన శివంగి ఉమెన్స్ పవర్ ఉత్తమ అవార్డును అందుకున్న తాజా మాజీ మున్సిపల్ చెర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా మాట్లాడుతూ, వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు ఉత్తమ ఆత్మీయ పురస్కారాలు ఏర్పాటు చేశారని తెలియజేశారు.

## విధి నిర్వహణ లో నిర్లక్ష్యం తగదు



తెలంగాణ కెరటం, మార్చి 23,మందమర్రి టౌన్ మందమర్రి ఏరియాలోని వివిధ గనులు విభాగాలలో సంక్షేమ అధికారులతో డిజిఎమ్ (పర్సనల్) అశోక్ అధ్యక్షతన సోమవారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏరియాలోని సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు, వెల్ఫేర్ ఆఫీసర్లు, పర్సనల్ ఆఫీసర్ అసిస్టెంట్లు మరియు డీలింగ్ క్లర్కులతో జరిగిన ఈ సమావేశంలో 2022 నుండి 2025 వరకు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవుతున్న (క్రోనిక్ అబ్సెంటేస్) ఉద్యోగుల పరిస్థితిని క్షుణ్ణంగా చర్చించారు. 2022 సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్న క్రమశిక్షణా కేసుల ప్రస్తుత స్థితిని డీజీఎం పర్సనల్ అశోక్ సమీక్షించారు. విధులకు వరుసగా గైర్హాజరవుతున్న ఉద్యోగులపై తీసుకుంటున్న చర్యలలో ఎటువంటి జాప్యం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. దీర్ఘకాలికంగా విధులకు దూరంగా ఉంటున్న ఉద్యోగులకు వెల్ఫేర్ ఆఫీసర్ల ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించాలని, వారి సమస్యలను విశ్లేషించి విధుల్లో చేరేలా ప్రోత్సహించాలని డిజిఎమ్ సూచించారు. యాడమ్స్ డేటా అప్‌డేషన్: క్రమశిక్షణా చర్యలకు (డిస్కప్లైనరీ యాక్షన్) సంబంధించిన పూర్తి సమాచారాన్ని యాడమ్స్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఖచ్చితత్వంతో అప్‌డేట్ చేయాలని డీలింగ్ క్లర్కులను అసిస్టెంట్లను ఆదేశించారు. డిజిటల్ రికార్డుల నిర్వహణలో ఏ మాత్రం అలసత్వం వహించవద్దని హెచ్చరించారు. దీర్ఘకాలిక గైర్హాజరీ వల్ల ఉత్పత్తి, ఉత్పాదకత దెబ్బతినకుండా, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించి తుది నివేదికలు సమర్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అశోక్ మాట్లాడుతూ, సంస్థ నియమ నిబంధనలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో డివై పి ఎం ఆసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సందీప్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వంశీ,ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు, అన్ని గనుల సంక్షేమాధికారులు, సంబంధిత విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యాచార నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి మార్చి 23 2016 సంవత్సరం లో పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసులో నిందితుడికి కోర్టు పదేళ్ల కారాగార శిక్ష , 12000 రూపాయల విధిస్తూ తీర్పునిచ్చిందని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు. పరిగి మండలం,ఒక గ్రామానికి చెందిన సుక్కాని అంజయ్య (37) అనే వ్యక్తిపై 2016లో అత్యాచారం మరియు బెదిరింపులకు (ఐపీసీ సెక్షన్లు 376, 506) సంబంధించి కేసు (సీ ఆర్ నంబర్: 268/2016) నమోదైంది. ఈ కేసు విచారణ వికారాబాద్‌లోని మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టులో కొనసాగింది. పోలీసులు సమర్పించిన పక్కా సాక్ష్యాధారాలను పరిశీలించిన గౌరవనీయ న్యాయమూర్తి చౌదరి చంద్ర కిషోర్, నిందితుడు అంజయ్య దోషిగా నిర్ధారిస్తూ 10 సంవత్సరాల జైలు శిక్ష మరియు 12,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా చేయడంలో విశేష కృషి చేసిన అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నాటి దర్యాప్తు అధికారులు వై. నాగేష్ (అప్పటి పరిగి ఎస్సై ), పి. ప్రసాద్ (అప్పటి పరిగి సిఐ ), ప్రస్తుత పరిగి సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్.హెచ్.ఓ మోహన్ కృష్ణలను , అలాగే కోర్టులో సమర్థవంతంగా వాదనలు వినిపించిన అడిషనల్ పి.పి. శ్రీమతి మెరాజ్ ఫిర్దౌస్, సి.డి.ఓ జగన్ మోహన్ రెడ్డి, మరియు కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్. నిరంజన్ గౌడ్ ల పనితీరును ఎస్పీ ప్రశంసించారు. మహిళల భద్రత విషయంలో జిల్లా పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని, నేరస్థులు చట్టం నుండి తప్పించుకోలేరని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.

## సేవా పురస్కార అవార్డు అందుకున్న కుమారస్వామి




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 23 : హైదరాబాద్ ఎల్బీనగర్ కేబీఆర్ కన్వెన్షన్ లో జరిగిన కార్యక్రమంలో పద్మశాలి ఉగాది పురస్కారాల సేవా అవార్డును ప్రముఖ సినీ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ చేతుల మీదుగా కోరుట్లకు చెందిన గోనికొండ కుమారస్వామి అందుకున్నారు. హైదరాబాదులో రెండు రోజుల పాటు తెలంగాణ భాష సంస్కృత శాఖ సౌజన్యంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర పద్మశాలి సంఘం నిర్వహించిన పద్మశాలి టెక్స్టైల్ ఎక్స్పో 2026 ఉగాది పురస్కారాలు అవార్డుల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పలు సేవా రంగంలో కృషి చేసిన వారికి రాష్ట్ర స్థాయి అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. ఈ అవార్డు రావడానికి కృషి చేసిన చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్, శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్, ఇప్పనపల్లి రమేష్, మార్తా రమేష్, తదితర పద్మశాలి ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,



తెలంగాణ కెరటం మెదక్: చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీస్ సంబంధిత ఇబ్బందులను నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో వ్యక్తిగతంగా మాట్లాడిన ఎస్పీ, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకుని, అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించారు. తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అంశాలపై సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతూ ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం రోజురోజుకు మరింత పెరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## ప్రజల సమస్యలు తీర్చడానికి ప్రజావాణి జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్

తెలంగాణ కెరటం సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతి మాసింగ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం...... దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అట్టి దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తారా కళాశాలను సందర్శించిన ఉస్మానియా అధికారుల బృందం

**సదాశివపేట** తెలంగాణ కెరటం సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాలను ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారుల బృందము సందర్శించి, కళాశాల విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలపై సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ప్రొఫెసర్ ఉపేందర్ రెడ్డి తో కూడిన ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారుల బృందము తార కళాశాలలోని వివిధ విభాగాల ల్యాబ్ లను, తరగతి గదులను, అదేవిధంగా లైబ్రరీ సదుపాయాన్ని, పిల్లలకు కల్పిస్తున్న కోకరికులర్ సదుపాయాలైన ఎన్సిసి ,ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వంటి వాటిని పరిశీలించి ప్రధానంగా లైబ్రరీలో విద్యార్థులకు పొందుపరిచిన వివిధ పుస్తకాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా కళాశాలలో పనిచేస్తున్న రెగ్యులర్ అధ్యాపకులు, కాంట్రాక్టు మరియు గెస్ట్ ఫ్యాకల్టీ వివరాలను, మొత్తం లైబ్రరీలో పొందుపరిచిన పుస్తకాల విలువను, వివిధ విభాగాలలో విద్యార్థులకు కల్పిస్తున్న లైబ్రరీ, లేబరేటరీ మరియు వాటికి సంబంధించిన అంశాలను వివరంగా పరిశీలించి తార కళాశాల కు మంచి భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు. అనంతరం కళాశాలకు సంబంధించిన వివిధ విభాగాల వివరాలను, కళాశాల అందిస్తున్న వివిధ కోర్సుల వివరాలను ప్రత్యేకంగా సేకరించడం జరిగింది. కళాశాల అభివృద్ధికి సంబంధించి కొన్ని సూచనలను కూడా చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, వివిధ విభాగాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జయంతి ఉత్సవాలకు భక్తులకు సమగ్ర సౌకర్యాలు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 23 : కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కలిసి వివిధ శాఖల అధికారులతో శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ..ఏప్రిల్ 01 నుండి 03,వ తేదీ వరకు కొండగట్టులో నిర్వహించనున్న ఉత్సవాలకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. త్రాగునీరు, చలివేంద్రాలకు ప్రాధాన్యత..వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, భక్తులు ప్రయాణించే మార్గాల వెంట చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పార్కింగ్, లైటింగ్, భద్రతా ఏర్పాట్లు..వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం 07 వాహన పార్కింగ్ సౌకర్యాలు కల్పిస్తూ, నీడ, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాత్రి వేళల్లో సరిపడ లైటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దీక్ష భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు..కాలి నడకన వచ్చే దీక్ష భక్తులకు ఉపశమనం కలిగించే ఏర్పాట్లు చేయాలని, మాల ధారణ తీసివేత, కేశ ఖండన, కోనేరు ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కేశ ఖండన కేంద్రాలు, షవర్ల ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సీసీ కెమెరాలు, వైద్య సేవలు.. భద్రత కోసం 64 సీసీ కెమెరాలను ఏర్పాట్లు, అత్యవసర వైద్య సేవల కోసం మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. పారిశుద్ధ్యం, అగ్నిమాపక చర్యలు..ఉత్సవాల సమయంలో పరిశుభ్రతను కాపాడేందుకు అవసరం మేరకు పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని తెలిపారు. కోనేరులోని నీటిని శుభ్రపరచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల కోసం అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు..రాత్రివేళల్లో నడిచి వచ్చే భక్తులకు రేడియం స్టిక్కర్లు పంపిణీ చేయాలని, పోలీస్ కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనులను జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తారని, కార్యక్రమాల సమన్వయ బాధ్యతలను జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి చూడాలని భక్తులకు ప్రసాదం అందించేందుకు తగిన సంఖ్యలో కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, ఆర్డీవో పి.మధుసూధన్, ఆలయ ఈ.ఓ అంజనా రెడ్డి, వివిధ స్థాయిల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

